AUTO SHOW
మన రాష్ట్రం మన పత్రిక నమస్తే తెలంగాణ Telangana Today ఆటో షో కు విచ్చేస్తున్న అతిథులకు ఇవే మా సాదర స్వాగత..సుమాంజలులు..
AUTO SHOW




థార్‌ను పరిశీలిస్తున్న నగరవాసులు





స్టాళ్లను పరిశీలిస్తున్న నగరవాసులు





# ఆటో ఎక్స్‌పో సూపర్ రెస్పాన్స్

- వాహన ప్రదర్శనకు అనూహ్య స్పందన
- తరలివచ్చిన సందర్శకులు
- కార్లు, బైక్‌ల గురించి తెలుసుకున్న నగరవాసులు
- వివరించిన స్టాళ్ల నిర్వాహకులు






డ్రైవింగ్ సీట్లో కూర్చొని కారును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్, కారు వద్ద యువతి

కమాన్‌చౌరస్తా, మార్చి 23: 'నమస్తే తెలంగాణ' 'తెలంగాణ టుడే' ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని జ్యోతిబా పూలే(సర్కస్) గ్రౌండ్‌లో నిర్వహించిన మెగా ఆటో షోకు మొదటి రోజు సూపర్ రెస్పాన్స్ వచ్చింది. ఉదయం 10 గంటలకు ప్రారంభం కాగా, అప్పటి నుంచే షోలో ప్రముఖ కార్లు, ద్విచక్ర వాహనాల కంపెనీలు ఏర్పాటు చేసిన స్టాళ్లను నగరవాసులు సందర్శించేందుకు వచ్చారు. సాయంత్రం వరకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమకు అనువైన కార్ల వివరాలు సేకరించడంతో పాటు బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు కల్పించే రుణ సదుపాయం గురించి తెలుసుకున్నారు. సాయంత్రం సమయంలో సందర్శకుల తాకిడి భారీగా పెరిగింది. ఈ క్రమంలో పెద్ద సంఖ్యలో కుటుంబ సభ్యులతో హాజరై వాహనాలు తిలకించారు. పలువురు వాహనాలను టెస్ట్ రైడ్ చేస్తూ సంబుర పడ్డారు. రాత్రి 9 గంటల వరకు సర్కస్ గ్రౌండ్ సందడిగా మారింది. కాగా, కరీంనగర్‌లో మొదటిసారిగా ప్రపంచ స్థాయి కార్ల కంపెనీలు ఈ షోలో భాగస్వామ్యమయ్యాయి. ఇప్పటి వరకు కరీంనగర్‌లో షోరూంలు లేని మెర్సిడిస్ బెంజ్, వోల్వో కార్లతోపాటు టయోటా కంపెనీలు కూడా తమ స్టాళ్లలో వాహనాలను ఏర్పాటు చేశాయి. 20కి పైగా కార్ల కంపెనీలతోపాటు బైక్‌లు, ఎలక్ట్రిక్ వాహన కంపెనీలు తమ ఉత్పత్తులను ప్రదర్శించడంతో సందర్శకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వివరాలు తెలుసుకున్నారు. ఈ షోకు మెయిన్ స్పాన్సర్ ఆదర్శ ఆటో మోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కాగా, అసోసియేట్ స్పాన్సర్లుగా మహావీర్ గ్రూప్ మెర్సిడిస్ బెంజ్, ఆడి హైదరాబాద్, వోల్వో, మహావీర్ ఐసుజు, ప్రైడ్ జీప్, గ్రీన్ హోండా, మోటార్ లైన్ మహీంద్ర డీలర్, క్వాంటం ఈ-స్కూటర్స్, కాకతీయ టయోటా, మారుతి సుజుకి, నెక్సా, మారుతి సుజుకి ఎరీన, ఆదర్శ ట్రూ వాల్యూ, మాలిక్ కియా, హైరా సుజుకి సంస్థలతోపాటు బ్యాంకులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇతర సంస్థలు పాల్గొన్నాయి. కాగా, సాయంత్రం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వచ్చి వాహనాలను పరిశీలించారు. ఇక్కడ జీఎస్ ఆనందర్, కలర్ సత్తన్న, రమేశ్ గౌడ్, లింగంపల్లి సత్యం, రమేశ్ రావు ఉన్నారు.

## నేడు ముగింపు కార్యక్రమం

నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటో ఎక్స్‌పో ఆదివారం సాయంత్రం 6 గంటలకు ముగింపు కార్యక్రమం నిర్వహించ నున్నారు. ఈ కార్యక్రమంలో బాలభవన్ చిన్నారులు సంగెం రాధాకృష్ణ బృందంతో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.



సందర్శకులకు కార్ల గురించి వివరిస్తున్న బెంజ్ సిబ్బంది




టెస్ట్‌డ్రైవ్ చేస్తున్న సందర్శకులు

















